## సింగిల్ పేజీ కథ

# రాక్షసానందం

‘అన్ని దానాలకన్నా విద్యాదానం గొప్పది’ అన్నది ఒకనాటి మాట. ‘అన్ని వ్యాపారాలకన్నా విద్యా వ్యాపారం మిన్న’ ఇది నేటి మేటిమాట. తాను నేర్చిన విద్యను నలుగురికీ నేర్పడం ఒక యజ్ఞంగా భావించాడు నాడు. పెట్టుబడి లేకుండా కేవలం జిమ్మిక్కులతో సంపాదన తెచ్చే ముడిపదార్థం నేటి విద్య.

పట్టణం నడిబొడ్డున వెలసింది శారదా విద్యానికేతన్. ‘అత్యాధునిక బోధన, కంప్యూటర్‌లో శిక్షణ, స్విమ్మింగ్ పూల్ వంటి అధునాతన సౌకర్యాలతో విద్యార్థుల పాలిట కల్పతరువు’ ఇలాంటి ప్రకటనలతో బాగా ఆకట్టుకున్న విద్యాసంస్థ అది. కేవలం నాలుగు రూంలతో మొదలైన విద్యాసంస్థ ఈనాడు నాలుగంతస్థుల భవన సముదాయంతో విరాజిల్లుతోంది.

ఉపాధ్యాయులకిచ్చే జీతాలు వేలెడంత. కాని వారిచేత చేయించుకునే పని మాత్రం బోలెడంత. మొదట్లో బాగున్నా రానురాను కేవలం వ్యాపారధోరణిలో నడుస్తున్న విద్యాసంస్థగా మారింది. బోధన, విద్యార్థుల సౌకర్యాలు ప్రకటనల వరకే పరిమితమయ్యాయి. చుట్టుప్రక్కల అంతకన్నా మంచి విద్యానిలయాలు లేవు. చెట్లు లేనిచోట ఆముదం చెట్టే మహావృక్షం అన్నట్టు పట్టణంలోని గొప్ప పేరును సంపాదించింది శారదా విద్యానికేతన్.

ఇటీవలనే శారదా విద్యానికేతన్‌కు అతి చేరువలో వెలసింది శాంతి విద్యానిలయం. రిటైరైన ఉపాధ్యాయులు అంతా కలిసి ఏర్పాటుచేసిన విద్యా నిలయమది. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, తక్కువఫీజులు. అచిరకాలంలోనే శారదా విద్యానికేతన్‌కు పోటీగా నిలిచింది శాంతి విద్యానిలయం.

ఇలాంటి సమయాలలోనే మనిషిలో ఉన్న అంతర్గత శత్రువులు బయటికొస్తారు. తనకంటే ఇతరులు గొప్పవారిగా చూడడం మానవుడు సహించలేడు. తన ఆధిక్యాన్ని నిలుపుకోవడానికి ఎంత నీచానికైనా సిద్ధమవుతాడు.

"నిన్నగాక మొన్న స్థాపించబడిన శాంతి విద్యానిలయం తమకంటే గొప్పగా పట్టణంలో పేరు సంపాదించడమా?" సహించలేకపోయింది శారదా విద్యానికేతన్ యాజమాన్యం. అవకాశం దొరికితే శాంతి విద్యానిలయాన్ని దెబ్బతీయాలని ఎదురుచూస్తున్నారు.

"ఉత్తమ విద్యాసంస్థల్ని గుర్తించి అందులో చదివే విద్యార్థినులకు తగిన స్కాలర్‌షిప్‌లిచ్చి ప్రోత్సహించాలనే సదాశయంతో మేమీ సంస్థను నెలకొల్పాం. అతి తక్కువకాలంలో ఎంతో అభివృద్ధిని సాధించిన మీ శాంతి విద్యానిలయానికి ఈ తోడ్పాటు అందించాలని నిర్ణయించాం. ఇందుకు మీరు చేయవలసిందల్లా ఒక్కటే. మీ విద్యాలయంలో చదువుతున్న అమ్మాయిల పూర్తివివరాలను ఫోటోలతో సహా పంపించడమే. ఒక్కసారి వివరాలు పంపిస్తే అమ్మాయి చదువు పూర్తయ్యేంత వరకూ స్కాలర్‌షిప్ పొందవచ్చు. అయితే ఒక చిన్న షరతు. అమ్మాయిలందరూ అబ్బాయిల్లాగా కటింగ్ చేయించి ఆ ఫోటోలనే మీరు పంపవలసి ఉంటుంది. ఇది మా సంస్థ నిర్ణయం. ఇందుకు మీకు సమ్మతమైతే అమ్మాయిల వివరాలను ఫోటోలతో సహ క్రింద తెలిపిన చిరునామాకు నిర్ణీతగడువులోగా పంపండి. గడువు దాటిన తర్వాత వచ్చిన దరఖాస్తులు పరిశీలించం" అదేదో సంస్థ పేరుతో హైదరాబాద్‌నుండి శాంతి విద్యానిలయం ప్రిన్సిపాల్‌గారికి స్పీడ్‌పోస్టులో ఒక ఉత్తరం అందింది.



వెంటనే స్టాఫ్ మీటింగ్ ఏర్పాటుచేశారు ప్రిన్సిపాల్ గారు. తమకు వచ్చిన లేఖను గూర్చి తర్జనభర్జన చేశారు. అమ్మాయిలకు కటింగ్ చేయించాలనే విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. "గడువు రెండురోజులు మాత్రమే ఉంది. హైదరాబాదుకి వెళ్ళి వివరాలు తెలుసుకుని వచ్చేటంత సమయం లేదు. ఇలాంటి అవకాశాలు రావడం అమ్మాయిల అదృష్టమే. పైగా ఒక్కసారి హెయిర్ కటింగ్ చేయించినంత మాత్రాన జరిగే నష్టం ఏమీ ఉండదు. కాబట్టి అమ్మాయిల తల్లిదండ్రులను పిలిపించి వారిని ఒప్పించి దరఖాస్తులను పంపడమే ఉత్తమం" స్టాఫ్ మొత్తం ఏకగ్రీవంగా నిర్ణయించారు.

అర్జంట్‌గా పేరెంట్స్ మీటింగ్ జరిగింది. చదువు పూర్తయ్యేదాకా స్కాలర్‌షిప్ వస్తుందంటే అందరూ సంతోషించారు. అమ్మాయిలకు అబ్బాయిల్లా హెయిర్‌కటింగ్ చేయించాలన్నదే సమస్యగా మారింది.

"ఎంతో ముద్దుగా జడవేసి పూలతో అలంకరించి మురిసిపోయే మా అమ్మాయి జడను కత్తిరించం"

"అబ్బో. మా అమ్మాయి ఎంత జాగ్రత్తగా పొడుగాటి జడను పెంచిందో. దాన్ని కత్తిరించాలంటే మా అమ్మాయి ఒప్పుకోదే"

"ఎన్ని షాంపూలు మార్చిందో, ఎన్ని బ్యూటీపార్లర్‌లు తిరిగిందో. ఇప్పుడు కటింగ్ చేయించుకోమంటే మా ఇంట్లో సత్యాగ్రహమే"...

ఇలా రకరకాల అభిప్రాయాలు వెలిబుచ్చారు పేరెంట్స్.

లెక్చరర్స్ ఎన్నో విధాలుగా నచ్చజెప్పారు. మొత్తం మీద ఎలాగయితేనేం అమ్మాయిలకు హెయిర్‌కటింగ్ చేయించడానికి తల్లిదండ్రులు ఒప్పుకున్నారు.

చకచకా పనులు మొదలయ్యాయి. శాంతి విద్యానిలయంలోని అమ్మాయిలందరికీ వెంట్రుకలు కత్తిరించారు. అబ్బాయిల్లా క్రాపింగ్ చేశారు. వెంటనే ఫోటోలు తీయడం, పూర్తి బయోడేటాతో హైదరాబాద్‌కు దరఖాస్తులు పంపడం జరిగింది.

తమ జడల్ని కత్తిరించుకోవడానికి నానా హంగామా చేశారు అమ్మాయిలు. ఏడ్పులు, పెడబొబ్బలు. ఇంత అందమైన జుట్టును వదులుకోవాలా అంటూ ఒక అమ్మాయి మూర్ఛపోయింది. ఇలాంటి అనుభవాల మధ్య దరఖాస్తులను హైదరాబాద్‌కు పంపారు. ఉపాధ్యాయులు కూడా బాధపడ్డారు.

నెలరోజులైనా హైదరాబాద్‌నుండి ఎలాంటి సమాచారం రాలేదు. శాంతి విద్యానిలయం యాజమాన్యం గుండెల్లో గుబులు పుట్టింది. అడ్రస్ చేతపట్టుకుని హైదరాబాద్‌కు పయనమయ్యారు ప్రిన్సిపాల్. తెలిసినవారందరిని అడిగాడు. అలాంటి అడ్రస్ కలిగిన సంస్థ నగరంలోనే లేదని తేలింది.

"అనుభవజ్ఞులు కదండి. ఎవరో ఏదో రాస్తే నమ్మడమేనా. అయినా అమ్మాయిల జడలు కత్తిరించాలన్న షరతు చూశాకైనా మీకనుమానం రాలేదా. ఎవరో

మీరంటే గిట్టనివాళ్ళు చేసిన కుట్ర ఇ . ఇకనుంచైనా జాగ్రత్తగా ఉండండి" ఎవరికి తోచినట వారు విమర్శిస్తుంటే సిగ్గుతో తలెత్తుకోలేకపోయాడు న్సిపాల్.

"మీమాటలు నమ్మి మోసపోయ . మా అమ్మాయిలు ఎంత ఏడుస్తున్నా విన ండా కటింగ్ చేయించాం. మీకు మీ చదువులకు నవ స్కారం. టీసీలు ఇప్పించండి. మా అమ్మాయిలను వేరే ట చదివించుకుంటాం" ఇలా అమ్మాయిల తల్లిదండ్ర లు మూకుమ్మడిగా విద్యాలయంపై దాడిచేశారు. ఇటు ంటి తప్పు ఇక ముందు రగదని అందర్నీ శాంతపరిచేసరికి తలప్రాణం తోకకొచ్చిన ట్లయింది యాజమాన్యానికి.

స్కా ర్షిప్ వస్తుందంటే అందరూ ఆశపడ్డారు. ఇప్పుడేమి తమ తప్పులేనట్లుగా కాలేజీవారే దోషులన్నట్లుగా మ ట్లాడారు పేరెంట్స్. ఈ సంఘటనతో శాంతి విద్యానిల యానికి నష్టం జరిగిందో లేదో కానీ మిగిలిన విద్యాసంస్థ లకు ఒనగూడిన లాభమేమీలేదు. విద్యాలయానికు న్న మంచిపేరును కొంతవరకూ తగ్గించగలిగారు. యాజమాన్యాన్ని మనస్తాపానికి గురిచేశారు. అంతేకాని ఇతరులు దీనివల్ల సాధించిందేమీ లేదు.

తమకు ఏ లాభం రాకపోయినా ఫర్వాలేదు. కాని ఇతరులు బాధపడాలి. వారు కష్టపడుతుంటే సానుభూతిని తెలుపుతూ తాము ఆనందించాలి. ఇదే మానవులలోని రాక్షసానందం. ఇలాంటివారు తామేమి సాధించాలనుకుంటారో వారికే తెలియదు.

**- టి.రామాంజనేయులు**
**(హాలహర్వి)**

# జ్ఞానోదయం

"లక్ష్మీ! కాఫీ రెడీయేనా? ఆఫీస్‌కు టైం అవుతోంది ఫైల్ ఎక్కడ పెట్టానో గుర్తుందా?" అం టూ అరుస్తున్న భర్త కేకలు ప్రస్తుతం లక్ష్మికి చికాకు కల్గి ంచడం లేదు.

"అమ్మా! నా సాక్స్ ఎందుకు ఉ ంచలేదు?" అని చిందులు వేసే కొడుకు, బాక్స్‌లో ఇడ్లీ డితే "నేను తినను పో" అంటూ మారాం చేసే కూతు రి మాటలు కూడా కోపం తెప్పించడం లేదు లక్ష్మికి.

"వస్తున్నానండీ" అంటూ చిరున వ్వుతో భర్తకి ఫైల్ అందించి

"వేరే సాక్స్ వేసుకో నాన్నా" అ కొడుకుకి అందించి పాపని బుజ్జగించి స్కూల్‌కి పంపుతున్న లక్ష్మిని ఆశ్చర్యంగా చూస్తూ ఆఫీసుకు ళ్లాడు లక్ష్మి భర్త.

ఆయన ఆశ్చర్యపు చూపుల్ని గు ర్తుచేసుకుని నవ్వుకుంటున్న లక్ష్మికి రెండురోజుల క్రి ందటి సంగతి గుర్తుకొచ్చింది. ఇలాగే ఆ రోజూ భర్తని లని తారా స్థాయిలో విసుక్కుంటూ పనిచేస్ తుంటుంటే "లక్ష్మీ"అంటూ భర్త కేక వినిపించింది.

"అబ్బబ్బా! ఛస్తున్నాను మీకూ మీ పి ల్లలకీ చేయలేక. మీకు కావాల్సినవి వండిపెట్టడ మూ, మీకు ప్రతీదీ అందించడంతోనే నా జీవితం గ డిచిపోతోంది. ఒక సరదాలేదు. ఒక సంతోషం లేదు" అ ంటూ విసుక్కుంటూ వచ్చిన లక్ష్మికి ఇంటిముం దు కారాగి ఉండడం గుమ్మంలో ఒకావిడ నిలబడి ఉండడం కన్పించింది.

'ఎవరు?' అనుకుంటూ దగ్గరికెళ్లింది.

తీరాచూస్తే తన చిన్ననాటి స్నేహితు రాలు కృష్ణవేణి.

"అబ్బ! ఎన్నాళ్లైంది కాదు కాదు ఎన్నే ళ్లయింది నిన్ను చూసి. ఏంటో హఠాత్తుగా ఊడిపడ్డావు?" ఆనందంలో ఆశ్చర్యంలో ఉక్కిరిబిక్కిరి అవుతూ ప్రశ్ని ంచింది.

"ముందర నన్ను లోపలికి రానిస్తావా లేదా?" అనేస రికి హడావిడిగా లోపలికి తీసుకొచ్చి సోఫా లో కూర్చోబెట్టి "కాఫీ తెస్తానుండు" అంటూ నిమిషంలో కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది.

ప్రశాంతంగా కూర్చుని చిన్ననాటి స్నేహి తురాలి వంక పరిశీలనగా చూసింది. మెళ్ళో గొలుసు, చేతులకి నాలుగేసి గాజు లు సింపుల్‌గానే ఉన్నా ఠీవిగా, దర్పంగా కన్పిస్తున్న ఆమె ని చూస్తుంటే మనసులో ఎక్కడో కలుక్కుమనిపించింది. చిన్నప్పటినుంచీ ఇద్దరూ కలిసి చదువుకున్నారు. ఎ సెట్‌లో సీటురాక బిఎస్సీలో చేరింది. తను మాత్రం ాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుని ఎంబిబియస్‌లో చేరింది. త ను మాత్రం డిగ్రీ చేసి బిఈడీ చేసి పెళ్ళిచేసుకుని ఇద్దరు పిల్లల తల్లి అయింది. కాన్పుకని పుట్టింటికి



వెళ్లినప్పుడు కృష్ణవేణి సంగతులు తెలుస్తుండేవి.

గైనకా జీలో మంచి పేరు తెచ్చుకున్నదని, హైదరాబాద్‌లో ప్రా స్ బాగా ఉందని, డబ్బులు దండిగా సంపాదిస్తోందని. అవన్నీ గుర్తొచ్చి నిట్టూర్చుతూ "ఏంటే సంగతులు! ఈ ఊరెందుకు వచ్చావు?" అని అడిగింది లక్ష్మి.

"ఏం లే దే! ఈ ఊళ్ళో మెడికల్ కాన్ఫరెన్స్‌కి పిలిచారు. మొన్న మ ఊరు వెళ్ళినప్పుడు అమ్మావాళ్ళ దగ్గర నీ అడ్రస్ తీస కున్నాను. ఎలాగూ మీటింగ్ సాయంత్రం కదా! ఈ లో పల నీతో కాస్సేపు మాట్లాడుకుందాం" అని అంటూ-

"ఆ! నీ సంసారం సంగతులేంటి?" అని అడిగింది కృష్ణవేణి.

"మా దగ్గరేం విశేషాలుంటాయి తల్లీ. భర్తగారికి, పిల్లలకి సేవలు చేయడం, జీతం భత్యం లేని నౌకరీ. గుర్తింపులేని చాకిరీ. అదిసరే గానీ, మంచి డాక్టరుగా పేరు తెచ్చుకున్నావు కదా. అందరూ గౌరవిస్తారు. స్వతంత్రంగా, హాయిగా ఇష్టం వచ్చినట్లు ఉంటావు. ప్రతి చిన్న దానికి భయపడకుండా సంతోషంగా ఉన్నావు కదా!"అంది.

దానికి కృష్ణవేణి దీర్ఘంగా నిట్టూర్చుతూ "ఏం సంతోషమే! ఒక్క క్షణం విశ్రాంతి అంటూ ఉండదు. అర్ధరాత్రి దాకా రోగులతో, రోగాల్తో విసిగి విసిగి వస్తాను కదా! వచ్చావా? అంటూ పలకరించే దిక్కు ఉండదు. ఎవరైనా నా కోసం ఎదురుచూసేవాళ్ళు ఉంటే బాగుండుననిపిస్తుంది. లంకంత ఇంట్లో నేను, వంగి వంగి దణ్ణాలు పెట్టే పనివాళ్ళు తప్ప 'నా' అనుకునే మనిషంటూ లేడు కదా! నువ్వే ఎంతో హాయిగా ఉన్నావు లక్ష్మీ! ఎంతో ప్రేమగా చూసుకునే భర్త, అమ్మా అమ్మా అంటూ కొంగు పట్టుకుని తిరిగే పిల్లలు, కొంచెం నలతగా ఉన్నా మేము అంటూ పరిగెత్తుకు వచ్చే అత్తామామలు, ఆడపడుచుల మధ్య ఎంతో ప్రశాంతంగా గడిచిపోతోంది నీకు. నేను చూడు ఇరవైనాలుగ్గంటలూ యంత్రంలా హాస్పిటల్ చుట్టూ తిరగడం ఒంటరిగా అన్నీ చేసుకోవడం. మంచి డాక్టర్ అన్న పేరు తప్ప నాకంటూ నేనేమీ సంపాదించుకోలేకపోయాను. ప్చ్" అంటూ నిట్టూర్చింది.

సాయంత్రం దాకా స్నేహితురాలి సొద అంతా విన్నాక లక్ష్మికి ఒక్కసారిగా జ్ఞానోదయం అయినట్లనిపించింది. 'ఇన్నాళ్ళూ తను బాగా చదువుకోలేక పోయానని, ఉద్యోగం చేయలేక పోతున్నానని, తల్లిదండ్రులు తనకు త్వరగా పెళ్ళిచేసేసి తన స్వేచ్ఛనంతా అణగదొక్కారనే దుగ్ధ ఉండేది. అందుకే ప్రతి నిముషం భర్తనీ, పిల్లలనీ విసుక్కుంటూ ఉండేది. ఇప్పుడేమో తన స్నేహితురాలు మాత్రం స్వతంత్రంగా ఉంటూ కూడా భర్త, పిల్లలూ లేని జీవితం నిస్సారమని బాధపడుతోంది. అంటే ఉన్నదాంట్లో తృప్తిపడలేక పోవడమే ఒక శాపం. ఇంకెప్పుడూ ఇతరులతో పోల్చుకోకూడదు. అసంతృప్తికి, విసుగుకి చోటివ్వకూడదు' అని ఒట్టు పెట్టుకున్నాక మనసు తేలికైంది లక్ష్మికి.

**- బి.యామిని (గుంటూరు)**